విశాలాంధ్ర గుంటూరు జిల్లా

ఇళ్లు తొలగింపు నిలుపుదల చేయాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి సలాంసెంటర్, రామాలయం, పోతురాజు గుడి, ముగ్గురు రోడ్డు, లంబాడిపేటలో గత 80 సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బలహీన వర్గాలకు చెందిన పేదలు రైల్వే స్థలాలలో నివాసం ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారికి ప్రత్యామ్నాయ ఇళ్ల స్థలాలు చూపించే వరకు ఇళ్లను తొలగించకుండా చర్యలు చేపట్టాలని అఖిలపక్ష పార్టీల నాయకులు విజయవాడ రైల్వే డివిజనల్ మేనేజర్‌కి వినతిపత్రం అందజేశారు. సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీహెచ్ బాబురావు, గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, జొన్న శివశంకర్ రావు, దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి, బూరగ వెంకటేశ్వర్లు, కె.బాబు, షేక్ సుభాని, సీపీఐ, తాడేపల్లి పట్టణ సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులముడి డేవిడ్ రాజు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మేకా వెంకటరామి రెడ్డి, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు దర్శనపు శామ్యూల్, టీడీపీ నాయకులు కొయ్యగుర మల్లేశ్వరరావు, తురక దుర్గారావు, బి.మరియన్న, డి.ప్రసాద్ తదితరులు ఉన్నారు.

7న సురక్ష వైద్య శిబిరం

విశాలాంధ్ర-మంగళగిరి : గణపతి నగర్‌లోని ఇందిరానగర్ డాక్టర్ వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఈ నెల 7వ తేదీన రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తారని హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అనూష అన్నారు. మంగళవారం వివరాలను ఆమె మీడియాకు వెల్లడించారు. ఉదయం 9నుంచి 5 గంటల వరకు వైద్య శిబిరం నిర్వహిస్తారన్నారు. సాధారణ వ్యాధులతోపాటు స్పెషలిస్టులు కూడా వైద్య సేవలు అందిస్తారన్నారు. నేత్ర పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్ళజోళ్ళు అందజేస్తారన్నారు. ఆరవ సచివాలయం పరిధిలో జరిగే ఆరోగ్య సురక్షకు సంబంధించి ఇప్పటికే సచివాలయం పరిధిలోని ఎర్బీ నగర్‌లో ఇంటింటికి ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు వెళ్లి రోగులను గుర్తించారన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అనూష విజ్ఞప్తి చేశారు.

8న దేవాలయాల వార్షికోత్సవం

విశాలాంధ్ర-మంగళగిరి : పెదవడ్లపూడి రేవేంద్రపాడు సెంటర్ చైతన్య నగర్ శ్రీ జ్ఞాన సాయిబాబా వారి దేవాలయం తొమ్మిదవ వార్షికోత్సవం, శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయం ఎనిమిదో వార్షికోత్సవం ఈ నెల 8వ తేదీన జరుగుతుందని దేవాలయాల కమిటీ ప్రతినిధి సైకం శివయ్య అన్నారు. దేవాలయం ఆవరణలో మంగళవారం వార్షికోత్సవాలకు సంబంధించిన గోడపత్రికలు, ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వార్లకు తెల్లవారుజామున విశేష అభిషేకము, కృష్ణుడు, నాగదేవతల పూజలు శిఖర కలశ కుంబాభిషేకం, శాంతి హోమం జరుగుతాయన్నారు. బాబా వారికి తెల్లవారుజామున కాకడ హారతితో ప్రారంభమై రాత్రి శ్రీ సాయి పల్లకి ఊరేగింపు, శేజ హారతితో పూజలు ముగుస్తాయన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం జరుగుతోందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా వారిని, స్వామివారిని దర్శించుకొని అన్న ప్రసాదాన్ని స్వీకరించి, స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు నాగళ్ళ వెంకట్రావు, సయ్యద్ కరిముల్లా, వి.ప్రభాకర్, ఆలూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోనగర్ ఏర్పాటు హాస్యాస్పదం

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరులో ఆటోనగర్ ఏర్పాటు చేస్తున్నామని వైసీపీ విధేయులు ప్రకటించటం హాస్యాస్పదమని తెలుగుదేశం పార్టీ నాయకులు మాదాల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే కిలారి రోశయ్య భవన్నారాయణ స్వామి భూముల్లో ఆటోనగర్ ఏర్పాటు ఏమైందని ప్రశ్నించారు. ఎన్నికల నేపథ్యంలో ఆటోనగర్ ఏర్పాటు చేస్తామనడం వందలాది కార్మికులను మోసం చేయటమేనని అన్నారు.

అరవింద స్కూల్‌లో క్రీడోత్సవం

విశాలాంధ్ర-తాడేపల్లి : అరవింద హైస్కూల్‌లో క్రీడోత్సవం(స్పోర్ట్స్ డే) కుంచనపల్లిలోని సీబీఎస్ఈ స్కూలు ఆవరణలో వైభవంగా జరిగింది. గత నవంబరులో స్కూలులో జరిగిన ఇంట్రామ్యూరల్ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బహుముఖ ప్రజ్ఞావంతులు ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ వినోద్ కుమార్ హాజరయ్యారు. పిల్లలు తమకు నచ్చినట్లుగా తమ గమ్యం నిర్దేశించుకోవాలని, ఎవరో చెప్పారని తమ గమ్యాలను మార్చుకోవద్దని ఆయన చెప్పారు. తన జీవితాన్ని ఉదాహరణగా తీసుకొని తాను ఎలా ఉన్నత స్థితిలోకి వచ్చినది పిల్లలకు వివరించారు. ఈ రోజులలో చాలా తక్కువ పాఠశాలలో క్రీడా మైదానాలు ఉన్నాయని మేనేజ్‌మెంట్ చదువుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాయని, ఆటలను విస్మరిస్తున్నారని ఆయన అన్నారు. పిల్లలకి చదువుతోపాటు ఆటలలో కూడా ప్రాధాన్యతని స్తున్నందుకు అరవింద యాజమాన్యాన్ని, వ్యాయామ ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు అహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూలు డైరెక్టర్ బి.ఇంద్రాణి, అకాడమిక్ కోఆర్డినేటర్ చాగంటి పద్మావతి, పాఠశాల సెక్రటరీ చాగంటి సాయి అరవింద్, నవ్య అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదం విచారణ పారదర్శకంగా జరపాలి

విశాలాంధ్ర, తెనాలి : దుగ్గిరాల శుభమ్ మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాదం విచారణ పారదర్శకంగా ఉండాలని, నివేదికను త్వరితంగా రైతులకు తెలియ చేయాలని కోరుతూ మంగళవారం ఆంధ్రప్రదేశ్ పసుపు రైతుల సంఘం సబ్-కలెక్టర్ ప్రకార్‌జైన్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. రైతులతో సబ్-కలెక్టర్ నివేదిక తయారు చేయడానికి కొంత సమయం పడుతుందని, త్వరగా నివేదిక ఇవ్వాలని మార్కెటింగ్ శాఖ, వ్యవసాయశాఖ ఉన్నతాధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కోల్డ్‌స్టోరేజ్ సంబంధించిన రికార్డులను కూడా సీజ్ చేసినట్లు, రైతులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వానికి నివేదించి న్యాయం జరిగేందుకు ప్రయత్నిస్తామని ఆయన హామీ ఇచ్చారు. క్వింటాల్ పసుపుకు రూ.11వేలుతో పాటు పూర్తి ఇన్సూరెన్స్ ఇవ్వాలని, కోల్డ్‌స్టోరేజ్ అద్దెలు, బ్యాంకు రుణాలు రద్దు చేయాలని పసుపు రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జొన్నా శివశంకరరావు, వేములపల్లి వెంకట్రామయ్యలు తెలిపారు. కార్యక్రమంలో పసుపు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ములకా శివసాంబిరెడ్డి, వెంకటేశ్వరరావు, టి.రమాదేవి, భీమవరపు శేషిరెడ్డి, చంద్రశేఖరరావు, ప్రదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన అర్బన్ సీఐ

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలోని వివిధ వార్డుల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల పోలింగ్ కేంద్రాలను మంగళవారం అర్బన్ సీఐ పి.భాస్కర్ పరిశీలించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం, ఎస్‌డబ్ల్యు కార్యాలయాల్లోని 176, 177, 178 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

ఎన్నికల విధుల్లో వాలంటీర్లు పాల్గొంటే కఠిన చర్యలు : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల విధుల్లో వాలంటీర్లు పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్‌ఓ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. మంగళవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరి రివిజన్ 2024 పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జనవరి 22 తర్వాత అందిన ప్రతి ఫారంను సూపర్వైజరి అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి ఆమోదం కోసం ఫార్వర్డు చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణకు తగిన విధంగా అధికారులకు విధులు కేటాయిస్తున్నామని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశాల్లో అందించిన ఫిర్యాదులు, అర్జీలను క్రమ పద్దతిలో రికార్డ్ చేసి, క్షేత్ర స్థాయి పరిశీలనకు బిఎల్‌ఓలకు పంపాలని ఆదేశించారు. గత వారం రోజుల కాలంలో గుంటూరు తూర్పు నియోజకవర్గం నుండి 1143, పశ్చిమ నియోజకవర్గం నుండి 1645 వివిధ ఫారాలు అందాయని, వాటిని ఆయా బిఎల్‌ఓలు ఎన్నికల నిబంధనల మేరకు పరిశీలించాలని, సూపర్వైజరి అధికారులు పర్యవేక్షణ చేస్తారని పేర్కొన్నారు. సమావేశంలో పశ్చిమ నియోజకవర్గ ఈఆర్‌ఓ, అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మి, ఏఈఆర్‌ఓలు సిహెచ్.శ్రీనివాస్, డి.వెంకట లక్ష్మి, ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కళ కోసం జీవితాన్ని అంకితం చేసిన గరికపాటి

విశాలాంధ్ర, తెనాలి : కళ కళ కోసం కాదు ప్రజల కోసం అంటూ జీవితాంతం ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి అభ్యున్నతి కోసం కృషి చేసిన త్యాగధనుడు గరికపాటి రాజారావు అని, ఆయనకు శ్మృత్యాంజలి ఘటించారు. మంగళవారం తెనాలిలోని గాంధీనగర్ ఇస్కఫ్ కార్యాలయ ప్రాంగణంలో అభ్యుదయ కళాసమితి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి, ఇస్కఫ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో డా. రాజారావు శతజయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. సభకు ప్రొఫెసర్ బి.లలితానంద ప్రసాద్ అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ రాజారావు గొప్పతనాన్ని వివరించారు. రాజారావు డాక్టర్‌గా వేలమంది ప్రజలకు వైద్యసహాయం అందించారని దానితోపాటు అలనాడు ఉభయ రాష్ట్రాలలో ప్రజానాట్యమండలి అభ్యున్నతి కోసం కళాకారులను తీర్చిదిద్దారని చెప్పారు. మహానటి జమున, రామకోటి తదితర కళాకారులను సినిమా ప్రపంచానికి అందించారన్నారు. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా నాయకునిగా గ్రామగ్రామానా డా.మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి, సీతాకుమారి, రాజబాబు, రమణారెడ్డి, పెరుమాళ్ళు లాంటి వందలమందితో మాభూమి, పోతుగడ్డ, అపనింద తదితర నాటక, నాటికలు, జానపద కళారూపాలు తయారు చేసి వాడవాడలా ప్రదర్శించారని చెప్పారు. ప్రజా చైతన్యం కోసం ప్రదర్శనలు ఇచ్చి ప్రజల్లో మార్పు తీసుకువచ్చిన ఘనత రాజారావుకే దక్కుతుందన్నారు. ప్రప్రథమంగా 100మంది కళాకారులను తాను తీసిన "పుట్టిల్లు" సినిమా ద్వారా పరిచయం చేసిన ఘనత ఆయనదేనన్నారు. అలాంటి రచయిత, దర్శకుడు, నటుడు రాజారావుని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువతరం ముందుకు సాగాలన్నారు. గుంటూరు జిల్లా ప్రజానాట్య మండలి అధ్యక్షులు బొల్లి ముంత కృష్ణ రాజారావుతో ఉన్న అనుబంధాన్ని తెలి యజేస్తూ సినీనటుడు కృష్ణను కూడా నటనలో తీర్చిది ద్దారన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిషేధకాలంలో ఎన్నో కష్టాలు అనుభవించారన్నారు. సినీరచయిత ఆచార్య ఆత్రేయ నాటకాలు ఎవరు దొంగ, కప్పలు, పరివర్తన, భయం తదితర రచనలను నాటకీయకరణతో వేలాది ప్రదర్శనలు ఇచ్చిన ఘనత ఆయనకే చెందుతుందన్నారు. ఎన్నికల సమయంలో వందలాది నాటిక దళాలను తయారు చేసి కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో నటులు వంగా లక్ష్మారెడ్డి, కె.శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరావు, పద్మజ, విజయ, విజయదుర్గ తదితరులు పాల్గొన్నారు. సభా ప్రారంభంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గుడ్ మార్నింగ్ మంగళగిరికి అనూహ్య స్పందన

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్రవ్యాప్తంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న జగన్‌మోహన్ రెడ్డిని రాబోయే ఎన్నికలలో మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని గంజి పిలుపునిచ్చారు. మంగళగిరి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గంజి చిరంజీవి చేపట్టిన 'గుడ్ మార్నింగ్ మంగళగిరి' కార్యక్రమంలో భాగంగా మంగళవారం మంగళగిరి పట్టణంలోని 21వ వార్డు రత్నాల చెరువులో చిరంజీవికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. జగనన్న నినాదాలతో ప్రాంతం మారుమోగిపోయింది. వందలాదిగా పాల్గొని గడపగడపకు వెళ్తూ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిఒక్కరికి వివరిస్తూ మద్దతు కోరారు. జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించుకునేందుకు అందరం కలిసి సైనికుల్లా పనిచేయాలని చిరంజీవి పిలుపునిచ్చారు. అమ్మఒడి, చేయూత, ఆసరా, నేతన్నల నేస్తం, ఫీజు రీఎంబర్స్‌మెంట్, నవరత్నాల పథకాలతో పేద, బడుగు బలహీన వర్గాల గుండెల్లో చెరగని ముద్ర వేసుకొని ప్రతిఒక్కరి గుండెల్లో నిలిచిపోయే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లవరపు సుధారాణి, బియ్యం శ్రీను, మహమ్మద్ ఫిరోజ్, ఆకురాతి రాజేష్, పాలేటి కృష్ణవేణి, తోటా శ్రీనివాసరావు, బెజ్జం రాజాజీ తదితరులు పాల్గొన్నారు.

ఓబీఈతో బోధనకు మరింత పదును

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అవుట్ బేస్డ్ ఎడ్యుకేషన్ విద్యా విధానం, ప్రశ్నా పత్రాల రూపకల్పన ద్వారా అధ్యాపకులు మరింతగా నిష్ణాతులుగా మారవచ్చునని ప్రముఖ విద్యావేత్త, ఐపీఎస్సీ సొల్యూషన్స్ కేరళ చైర్మన్ డాక్టర్ మెండస్ జాకోబ్ పేర్కొన్నారు. స్థానిక సాంబశివపేట ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో ఐక్యూఏసి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా కళాశాల ఐసిఎస్ఆర్ సొల్యూషన్స్‌తో ఓబీఈ ఇంప్లిమెంటేషన్ అండ్ క్వశ్చన్ బ్యాంక్ ప్రిపరేషన్ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. అనంతరం రెండు రోజులు పాటు నిర్వహించే సదస్సు మొదటి రోజు సమావేశంలో డాక్టర్ జాకబ్ మాట్లాడుతూ ఆన్లైన్ విధానం ద్వారా పరీక్షా పత్రాలు రూప కల్పనలో ఓబీఈ ఎడ్యుకేషన్ అనుసరించడం ఎకడమిక్ కరికులంను సులభతరం చేసుకోవచ్చన న్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్, ఇన్‌ఛార్జ్ ఆర్జెడి డాక్టర్ వి.రమ జోత్స్న కుమారి మాట్లాడుతూ ఆన్లైన్ పరీక్ష విధానాన్ని రూపొందించుకోవడంలో రాష్ట్రంలోనే ప్రభు త్వ మహిళా కళాశాల మొదటి స్థానంలో నిలిచిందన్నారు. కార్యక్రమంలో ఐక్యుఏసి కో-ఆర్డినేటర్ డాక్టర్ డి. మధుసూదనరావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ డి.విజ యశ్రీ, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ డోరక విజయ కుమారి, డాక్టర్ జి.మల్లికార్జునరావు, వివిధ విభాగాల హెచ్వోడీలు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లకు ఓటరు కార్డులు ఇవ్వొద్దు: కోవెలమూడి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గెలుపు కోసం అడ్డదారులు తొక్కుతున్న వైసిపి నేతలు ఇప్పుడు బరి తెగించి వాలంటీర్ల ద్వారా ఓటర్ కార్డులు అడుగుతున్నారని, అప్పటికే పార్టీ, కులాల వారిగా వారిని ధృవీకరించుకొని టిడిపి సానుభూతిపరుల ఓటర్లను తొలగించే దుష్టపన్నాగానికి వైసిపి ఒడిగట్టిందని, ఎవరు కూడా వాలంటీర్లకు ఎటువంటి సమాచారం ఇవ్వదని, ముఖ్యంగా ఓటర్ కార్డులను ఇవ్వదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర తెలిపారు. మంగళ వారం జిల్లా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లడుతూ.. ఓటమికి చరమాంకంలో ఉన్న వైసిపి ఏదో మాదిరిగా గెలవాలని కుయుక్తులకు పాల్పడుతున్నదని అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నిసార్లు హెచ్చరించినప్పటికీ అధికారుల వైఖరిలో మార్పు రావటం లేదని, కొత్త ఓటర్ జాబితాలో డబల్ ఎంట్రీలు, డెత్ ఓట్లు ఇప్పటికి ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేసారు. కొత్తగా చిలకలూరిపేట నుండి కుడా కొత్తగా ఓట్లను పశ్చిమలో చేర్చుతున్నారని, దీని వెనుక ఉన్న అసలు కుట్ర కోణాన్ని అతి త్వరలో చేదిస్తామని కోవెలమూడి రవీంద్ర హెచ్చరించారు. కార్యక్రమంలో పరిశీలకులు సింహాద్రి కనకాచారి, ఈరంటి వర ప్రసాద్, మానం శ్రీనివాస్, కొమ్మినేని కోటేశ్వరావు, కసుకుర్తి హనుమంతరావు, రాజీవ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు ఎన్ని సీట్లు కేటాయిస్తారో తెలపకపోవటం సిగ్గుచేటు: క్రాంతికుమార్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాజకీయ పార్టీలు బీసీ లకు ఎన్ని అసెంబ్లీ సీట్లు కేటాయిస్తారో ఇంకా తెలియజేయకపోవటం సిగ్గుసేటు అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతి కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక చుట్టుగుంట బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ పార్టీలు బీసీల జపం చేస్తున్నాయని, కానీ ఏ పార్టీ కూడా బీసీ డిక్లరేషన్ చేయలేదన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా బీసీలకు ప్రతి పార్లమెంట్ సెగ్మెంట్లో మూడు స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. పార్టీలలో ఉన్న ఏ నాయకుడైన బీసీలకు 50శాతం టికెట్స్ ఇస్తానని చెప్పలేదు. పార్టీలు బీసీ రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సులు పెట్టి మీ సమస్యలు చెప్పండి అని అనడం సిగ్గుచేటని, బీసీ స్థితిగతుల గురించి పార్టీలకు తెలియదా అని ప్రశ్నించారు. ఇది కేవలం బీసీల ఓటు బ్యాంకు రాజకీయం కోసం పెడుతున్న సమావేశాలని తెలియజేసారు. అలాగే రాబోయే ఎన్నికల్లో బీసీలకు టికెట్ కేటాయించరో అక్కడ బీసీలను ఏకగ్రీవంగా నిలబెట్టి ఆ పార్టీలను ఓడిస్తామని హెచ్చరించారు. త్వరలో బీసీల స్థితిగతుల గురించి బీసీ సభలు పెట్టి రాష్ట్రం మొత్తం తెలియజేస్తునామని, దానికి సంబందించిన కార్యాచరణ ఏర్పాటు చేస్తున్నామని క్రాంతి కుమార్ తెలియజేశారు.

త్వరగా గుర్తిస్తే క్యాన్సర్ నయం చేయొచ్చు: సుల్తాన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : క్యాన్సర్‌ను ఎంత త్వరగా గుర్తిస్తే అంత త్వరగా నయం చేయవచ్చని హోప్‌విన్ హాస్పిటల్ చైర్‌పర్సన్, యువ నారీ హెల్త్ కేర్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ షమ సుల్తాన అన్నారు. సోమవారం నల్లపాడు రోడ్డులోని ఫ్యూచర్ ఫోకస్ మహిళా జూనియర్ కళాశాలలో క్యాన్సర్ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ షమ సుల్తాన క్యాన్సర్‌ల రకాలు..వాటి లక్షణాలు..స్క్రీనింగ్, చికిత్సా పద్దతులు గురించి విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. అలాగే గర్భాశయ క్యాన్సర్, వ్యాక్సిన్‌ల ప్రాముఖ్యత గురించి మనకు ఎంత తొందరగా తెలిస్తే అంత త్వరగా క్యాన్సర్‌ను నయం చేయవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, హోప్‌వినల్ హాస్పిటల్ మేనేజర్ పి.నాగేశ్వరరావు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ముగిసిన పోలేరమ్మ దేవస్థానం వార్షికోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు : గోరంట్ల గ్రామంలోని శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థానం 7వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. గోరంట్ల మాజీ సర్పంచ్ యర్రంశెట్టి వేణుగోపాల్ పర్యవేక్షణలో ఈ నెల 4వ తేదీన పంచామృతాభిషేకంతో మొదలై, అష్టోత్తర శతనామావళి కుంకుమార్చనతో ప్రత్యేక పూజ, అన్నదాన కార్యక్రమాలతో వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్, రాష్ట్ర దేవాదాయ శాఖ సలహదారుడు జ్వాలాపురం శ్రీకాంత్‌లు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. తులసి ధర్మచరణ్ మాట్లాడుతూ సమయం ఉన్నప్పుడు ప్రతిఒక్కరు దైవ కార్యక్రమాల్లో పాల్గొనటం వలన ఎంతో ఉపశమనం లభిస్తుందన్నారు. అందుబాటులో ఉన్న దేవాలయాల అభివృద్ధికి ప్రతిఒక్కరూ తమకు తోచిన విధంగా చేయూతనందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రిపుల్‌ఎక్స్ సోప్స్ అధినేత అరుణాచలం మాణిక్యవేల్, కంచర్ల ఆంజనేయులు, యర్రంశెట్టి సూరి, డాక్టర్ కంతా జగదీష్, తాళ్ళ నాగరాజు, వేద సీడ్స్ జీఎం తోట రంగారావు, డీజీఎం దావులూరు నాగబాబు, తేలప్రోలు వెంకట్రావు, గాజుల సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల బారినపడితే బలహీనపడతారు: డీఎంహెచ్ఓ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నులి పురుగుల బారిన పడిన వారు మానసికంగా.. శారీరకంగా బలహీనపడతారని గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్ఓ)డాక్టర్ విజయలక్ష్మీ పేర్కొన్నారు. స్థానిక డిఎంహెచ్ఓ కార్యాలయలోని సమావేశ మందిరంలో ఆమె అధ్యక్షతన జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రవేట్ పాఠశాలల ఉపాధ్యాయులతో.. జిల్లా స్థాయి కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌బీఎస్‌కె జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ అమర్తలూరి శ్రావణ్‌బాబు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి, అగస్టు నెలల్లో జాతీయ నులి పురుగుల కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. 9వ తేదీన 95శాతం పిల్లలకు నులి పురుగుల నివారణ మాత్రలు మింగించాలని, మిగిలిన వారికి 16వ తేదీన వేయనున్నట్లు తెలిపారు. విజయలక్ష్మీ మాట్లాడుతూ ఒక సంవత్సరం నుంచి 2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర మెత్తగా పౌడర్ చేసి నీళ్ళలో కరిగించి మింగించాలని అన్నారు. 2 సంవత్సరాలు దాటిన పిల్లలకు ఆ మాత్రలను చప్పరించాలని పేర్కొన్నారు. జిల్లా వైద్య శాఖాధికారి శైలజా మాట్లాడుతూ ఈ కార్యక్రమం గురించి పిల్లల డైరీలో నమోదు చేయాలని, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల పిల్లలకు మాత్రలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ కెవీ సుబ్బరాజు, పీడీ శిశు సంక్షేమ శాఖ అధికారి ఉమాదేవి, డిప్యూటీ డీఈఓ నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డ్రైవర్స్ డే

విశాలాంధ్ర-తాడేపల్లి : డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్రీయ చలాక్ ఏక్తా మంచ్ జనరల్ సెక్రటరీ లాల్ భాషా డిమాండ్ చేసారు. ఫిబ్రవరి 6వ తేదిని నేషనల్ డ్రైవర్స్ దేగా ప్రకటించాలని కోరారు. తాడేపల్లిలో డ్రైవర్స్ దేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లాల్ భాషా మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోదులు నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు డ్రైవర్‌గా పనిచేసిన కల్నల్ నిజాముద్దీన్ తన ఒంట్లో మూడు బుల్లెట్లు దిగినా ఏమాత్రం వెనుకంజ వేయకుండా వృత్తిధర్మం పాటించారన్నారు. ఆయన మరణించిన తేది ప్రతి ఒక్క డ్రైవర్ స్మరించుకోవాలన్నారు. తాడేపల్లిలో డ్రైవర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్రీయ ఏక్తా మంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రైవర్స్ డేలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు నాగేంద్ర, లాల్ బాషాలు మాట్లాడుతూ డ్రైవర్ వృత్తి ఎంతో గొప్పదన్నారు. రవాణారంగంలో డ్రైవర్ ఉంటేనే ఏ వస్తువైనా ఒకచోట నుంచి మరొకచోటకు తీసుకెళ్లగలుగుతారన్నారు. కరోనా టైమ్‌లో డ్రైవర్‌లు పడ్డ కష్టాలు అన్నీ ఇన్నీ కావనీ అయినా ప్రాణాలు త్యజించి డ్రైవర్లు పనిచేసారన్నారు. లక్షలాది మంది డ్రైవర్లుగా కొనసాగుతున్నా అనేక సమస్యలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి అన్నివిధాలుగా అండగా నిలిచి ఆదుకోవాలన్నారు. డ్రైవర్ల చట్టం అమలు చేయడంతో పాటు ప్రతి ఏటా ఫిబ్రవరి 6న డ్రైవర్స్ డే జరుపుకునేలా క్యాలండర్‌లో ప్రకటించాలని డిమాండ్ చేసారు. కల్నల్ నిజాముద్దీన్ ధైర్యం, త్యాగనిరతిని గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన డ్రైవర్లు పాల్గొన్నారు.

నారా భువనేశ్వరికి ఘన స్వాగతం

విశాలాంధ్ర-మంగళగిరి: నియోజకవర్గంలోని పెద్దవడ్లపూడి గ్రామంలో శివాలయం సెంటర్‌లో మంగళవారం నారా భువనేశ్వరికి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు యేళ్ళ శివరామయ్య, జనసేన పార్టీ అధ్యక్షుడు నడపన దుర్గారావు, మాదల రమేష్ బాబు, అన్నే చంద్రశేఖర్, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, మొద్దుకూరి రమేష్, బొర్రా శ్రీకాంత్, కొడవలి ఆనంద్, జాలాది సందీప్, కటారి సాంబయ్య, బోయపాటి రమేష్, మరియదాసు, యోమినేని సుధాకర్, గడ్డిపాటి అపర్ణ, మినిగుల వెంకటేష్, జవ్వాది రామారావు, షేక్ బాజీవలి, పందిపాటి ప్రసాద్, కంచర్ల బద్రి, టింకు, ఓంకార్, ఖదీర్, కట్టా దుర్గారావు, లాలా తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో కమిషనర్ పర్యటన

విశాలాంధ్ర, తెనాలి : నూతనంగా బాధ్యతలు తీసుకున్న తెనాలి మున్సిపల్ కమిషనర్ శేషన్న పట్టణ పరిధిలోని వివిధ వార్డులలో విస్తృతంగా పర్యటించారు. కాలువలు, రోడ్లు, నీటి సరఫరా తదితర సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. 32వ వార్డులో ఆప్రాంతంలో ఉన్న ప్రజల సమస్యలు తెలుసుకొని ఆ సమస్యల పరిష్కారం కోసం సిబ్బందికి సలహాలు ఇచ్చారు. పట్టణాన్ని తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానని వివరించారు. ప్రజలు తమ సమస్యలను తెలియజేస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెనాలి మున్సిలప్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక పట్టణంలోని పరిస్థితులను కమీషనర్‌కు వివరించారు. పట్టణంలో పరిశుభ్రతకు ఇంకా చేయాల్సిన కృషి ఉందని తెలిపారు. ప్రజలందరూ పట్టణ పరిశుభ్రతకు తమ వంతు సహాయసహకారాలు అందిస్తే ఏలోటు లేకుండా తమ వంతు కృషి చేస్తామని ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో రాజేశ్వరరావు, సురేష్ రెడ్డి, హెల్త్ ఆఫీసర్ హెలెన్ నిర్మల, అనుపమ, గ్రీనరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'మై ఫస్ట్ ఓట్ టూ సీబీఎన్'

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఈ నెల 7 నుంచి గుంటూరు పశ్చిమలో "మై ఫస్ట్ ఓట్ టూ సిబిఎన్" పేరుతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా నూతనంగా ఓట్లు పొందిన యువత విద్యార్థిని విద్యార్థులను తెలుగుదేశం పార్టీ వైపు ఆకర్షించే కార్యక్రమం ప్రారంభిస్తున్నామని గుంటూరు పశ్చిమ టిడిపి ఇంచార్జ్ కోవెలమూడి రవీంద్ర నాని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఎపి లీడర్స్ వారియర్స్ పేరుతో క్షేత్ర స్థాయిలో నూతనంగా ఓట్లు పొంది మొదటిసారి ఓటుహక్కు వినియోగించుకో బోయె యువతీ యువకులను గుర్తించి ఈ రాష్ట్రానికి తెలుగుదేశం ప్రభుత్వ ఆవశ్యకత, నారా చంద్రబాబు నాయుడుకి ఎందుకు ఓటు వేయాలో ప్రత్యక్షంగా కలిసి సవివరంగా తెలియజేస్తారని అన్నారు. ఇందులో భాగంగా గుంటూరు పశ్చిమలో 9 మందితో కూడిన బృందాన్ని ఏర్పాటు చేసి రానున్న కాలంలో విస్తృతంగా ఎపి వారియర్స్ సేవలు పార్టీ వినియోగించుకోబోతున్నదని గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ తెలిపారు. ఈ జాబితాలో సాయి కృష్ణ, జ్యోతుల మురళి కృష్ణ, పోపూరి నరేంద్ర, ఉప్పల రామారావు, రాయపాటి అమృతరావు, కంచర్ల ధర్మ తేజ, జెట్టి జానకి రామయ్య, మహిళ నేతలు తులసి, మౌలిక, నేపక పద్మావతి ఉన్నారు.

తహశీల్దార్ రాజ్యలక్ష్మి బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-మేడికొండూరు : మండల తహశీల్దారుగా కోసూరి రాజ్యలక్ష్మి మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల నియమావళిలో భాగంగా తహశీల్దార్ల బదిలీలలో నెల్లూరు నుంచి మేడికొండూరు వచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కరించడంలో కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే సంప్రదించవచ్చునని, మరీ ముఖ్యంగా ఓటర్ల నమోదు ప్రక్రియలో తప్పులను గుర్తించినట్లయితే ఓటర్లు తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు కొత్తగా ఓట్లు నమోదు చేసుకోవాలని ఆమె తెలియజేశారు.

సర్పంచ్‌ల అక్రమ అరెస్ట్ అనైతికం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సర్పంచ్‌ల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని అఖిల భారత పంచా యితీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిలకలపూడి పాపారావు డిమాండ్ చేశారు. గుంటూరులోని నల్లపాడు పోలీస్ స్టేషన్ లో అరెస్ట్ అయిన సర్పంచులను మంగళవారం పరామర్శించారు. వారు మాట్లాడుతూ మహిళా సర్పంచులు అని చూడకుండా పోలీస్ స్టేషన్లకు రాత్రులు పిలిపించడం అనైతికమని ధ్వజమెత్తారు. ఏపీ సర్పంచుల సంఘం, పంచాయితీ రాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో తలపెట్టిన ఛలో అసెంబ్లీ కార్యక్రమంలో సర్పంచులు శాంతియుతంగా అసెంబ్లీ వద్దకు వెళ్లే దానికి ప్రయత్నిస్తున్న తరుణంలో పోలీసులు వారిని ఈడ్చికెళ్ళి బస్సుల్లో వేయటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తంచేశారు. సర్పంచ్ అనే వ్యక్తి గ్రామానికి ప్రధమ పౌరుడు అని, ప్రభుత్వంలో భాగస్వామి అని అన్నారు. గ్రామ స్వరాజ్యం ధ్యేయంగా జాతిపిత మహాత్మగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తులు సర్పంచులు అని, అటువంటి సర్పంచులను అసెంబ్లీ వరకు కూడా వెళ్లనీయకుండా బూట్ కాళ్లతో తన్నడం..లాఠీలతో నెట్టుతూ బస్సులో వేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి చర్యలను మానుకుని సర్పంచుల న్యాయమైన డిమాండ్లను తక్షణం పరిష్కరించాలన్నారు.

ఆర్థిక సహాయం అందజేసిన కాట్రగడ్డ

విశాలాంధ్ర-తాడేపల్లి : వడ్డేశ్వరంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన్‌రావు ఆర్థిక సహాయం అందజేశారు. రూ.10 వేల చొప్పున వడ్డేశ్వరం దాసు, షేక్ బాబు వలి, సయ్యద్ సలీంకి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ముగ్గురికి రూ.10 వేల చొప్పున రూ.30 వేలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో వడ్డేశ్వరం టీడీపీ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈపూరి బాబు, వడ్డేశ్వర అబ్రహం, చావలి సురేష్, జోరుగా దాసు, షేక్ నాగూర్ వలి, పాకనాటి మధు, షేక్ ఇమాంస, వడ్డేశ్వరం ప్రసాద్, కొడవటి సురేష్, పటాన్ మస్తాన్ వలి, గురువింద పల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక పట్టణంలోని 30వ వార్డ్, సంజయ్ గాంధీ నగర్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న తెలుగు దేశం పార్టీ కార్యకర్త షేక్ మస్తాన్ వలిని మంగళవారం ఆపార్టీ అధికార ప్రతినిధి, సినీ నిర్మాత లగడపాటి శ్రీనివాసరావు పరామర్శించారు. అనంతరం డాక్టర్ గోరంట్ల వీరాంజనేయులు అందజేసిన ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి క్రియాశీలక కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యంతో ఉండాలని అన్నారు. పార్టీ పెద్దల దృష్టికి తీసుకుని వెళ్లి మరింత సహాయ సహకారాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు. నలబోతుల శ్రీను, కొండ్రముట్ల సుభాని, మరిడి సురేష్, వీరగంధం ప్రశాంత్, పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షుడు కే అశోక్ నాయక్, పల్లె డేవిడ్, అనిల్, శ్రీను, కామిశెట్టి మహేష్, తన్నీరు ఆంజనేయులు, 30వ వార్డు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

త్వరలో జలకళకు విద్యుత్ లైన్లు, మోటార్లు

విశాలాంధ్ర-వెల్దుర్తి: మండల పరిధిలోని గ్రామాల్లో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కరువు ప్రాంతాన్ని దృష్టిలో పెట్టుకొని రైతుల భూము లలో వేయించిన జలకళ బోర్లను అధికారులు పరిశీలించారు. బోర్ యొక్క లోతును, విద్యుత్తు లైన్లు ఎంత మేరకు అవసరమవుతాయో పరిశీలించారు. త్వరలోనే బోరు బావులకు కావలసిన మోటార్లను విద్యుత్తు లైన్లను ఏర్పాటు చేసి వ్యవసాయానికి అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది అన్నారు. ఈ పరిశీలనలో డిఆర్పి ఈ గురుస్వామి, టెక్నికల్‌అసిస్టెంట్ గోవిందరాజులు, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి అండగా నిలవండి

విశాలాంధ్ర-పెదకూరపాడు: అన్ని వర్గాల ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని పెదకూరపాడు శాసనసభ్యులు శంకరరావు ప్రజలను కోరారు. మండలం పరిధిలోని కంభంపాడు గ్రామములో రూ.43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ గ్రామాభివృద్ధే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ పాలన సాగుతుందన్నారు. ప్రజలకు మంచి చేస్తున్న వైఎస్సార్సీపీ కావాలో.. మభ్యపెట్టే టీడీపీ కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. అందుకే విచక్షణతో ఆలోచించి మంచి చేస్తున్న తమ ప్రభుత్వానికి, తనకు అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యామర్తి శాసరత్నం మస్తాన్, సర్పంచి అత్తిమళ్ళ నాగేశ్వరరావు, ఎంపిటిసి సామ్రాజ్యం, వైసీపీ యువజన నాయకులు అత్తిమల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి

విశాలాంధ్ర-అమరావతి : గత నాలుగున్నరేళ్లలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు ప్రజలను కోరారు. అమరావతి మండలంలోని ఉంగుటూరు గ్రామంలో రూ.43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రూ.24 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.17.50 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ గ్రామాభివృద్ధే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ పాలన సాగుతుందన్నారు. గతంలో సంక్షేమ పథకాలు అందాలన్నా, సర్టిఫికెట్లు కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సివచ్చేదన్నారు. కానీ సీఎం వైఎస్ జగన్ పాలనలో పరిపాలన గడప వద్దకు వచ్చిందన్నారు. విచక్షణతో ఆలోచించి మంచి చేస్తున్న తమ ప్రభుత్వానికి, తనకు అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు. తనను మరోసారి నమ్మి గెలిపిస్తే.. మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

వేదంతో వైద్య సేవలు పొందవచ్చు

విశాలాంధ్ర-రెంటచింతల : మానవులకు సోకే వ్యాధుల నివారణకు వేదం ద్వారా కూడా వైద్య సేవలు పొందవచ్చునని విశ్రాంత చీఫ్ సెక్రటరీ ఎల్వీ సుబ్రమణ్యం అన్నారు. మంగళవారం స్థానిక వాసవి అమ్మవారి ఆలయంలో శ్రీధాత్రే నమః సేవాసంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు 60 రోగాలకు వేదం ద్వారా ఉపశమనం పొందవచ్చునన్నారు. అనంతరం శిబిరానికి వచ్చిన రోగులతో ముచ్చటించారు. అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. వీరి వెంట చెన్నకేశవ శాస్త్రి, యేచూరి కొండలు, గుండా రామమూర్తి, నాళం బాబు, మట్టపల్లి, బొడ్డుపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ నౌకర్ల మండల అధ్యక్షులుగా వెంకటేష్

విశాలాంధ్ర-దుర్గి : అడిగొప్పల గ్రామానికి చెందిన గ్రామ నౌకర్ లంజపల్లి వెంకటేష్ మండల గ్రామ నౌకర్ల సం ఘం అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దుర్గిలో జరిగిన నౌకర్ల సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సెక్రటరీగా షేక్ మస్తాన్‌వలి, జాయింట్ సెక్రటరీగా షేక్ కరీముల్లా మరికొంత మంది కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు. నూతన కమిటీకి పల్నాడు జిల్లా గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం జిల్లా కమిటీ అభినందనలు తెలియజేశారు. మీ నాయకత్వంలో ప్రతి ఒక్క విఆర్ఏని కలుపుకుపోయి, ఐక్యమత్యంతో మన హక్కుల కొరకు పోరాడటానికి కృషి చేయాలని కోరారు. వెంకటేష్ భవిష్యత్తులో నువ్వు మంచి నాయకుడిగా ఎదగాలని, జిల్లా కమిటీకి కూడా సలహాలు సూచనలు అందిస్తూ సహాయ సహకారాలు అందిస్తూ మంచి నాయకుడిగా ఎదగాలని జిల్లా అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ నౌకర్లు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్.నూరి ఫాతిమా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం 5వ డివిజన్...10వ డివిజన్‌లలో వైసీపీ నాయకుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూరి ఫాతిమా మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు 98 శాతం పూర్తి చేశామన్నారు. శివారు కాలనీల్లో సైతం అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో విభేదాలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మన పార్టీ జెండా మోసే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని, రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో తూర్పు నియోజకవర్గాన్ని గెలిపించే దిశగా ముందుకు సాగేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పోరేటర్లు యాట్ల రవి, మీరావలి, వైసీపీ నాయకులు కర్ణుమా, వాక శ్రీనివాసరెడ్డి, మద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి, తోట ఆంజనేయులు, రామయ్య, నాగూర్, శ్యామల, నర్సా కుమారి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

16న గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మె జయప్రదం చేయాలి: వెలుగూరి

విశాలాంధ్ర-గుంటూరు : కేంద్ర కార్మిక సంఘాలు, 500లకు పైగా రైతు సంఘాలు సంయుక్తంగా ఈ నెల 16న దేశవ్యాప్తంగా గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెకు పిలుపునిచ్చాయని, విజయవంతం చేసేందుకు గుంటూరు జిల్లాలోని ఏఐటీయూసీ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలు గూరి రాధాకృష్ణమూర్తి పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ గుంటూరు జిల్లా సమితి సమావేశం జిల్లా అధ్యక్షుడు ఆకిటి అరుణ్ కుమార్ అధ్యక్షతన గుంటూరులోని సంఘ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దేశంలోని ప్రజలు, రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువత అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ఎన్ని పోరాటాలు నిర్వహించిన కేంద్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని, అందువల్లనే రైతాంగం, కార్మిక వర్గం ఏకమై దేశవ్యాప్తంగా పోరాటానికి సిద్ధమయ్యాయని తెలిపారు. ఈ నెల 16న నిర్వహించబోయే గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజలను మమేకం చేస్తూ విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న మూడు ప్రధాన రాజకీయ పార్టీలు ఏవి కూడా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నించలేకపోతున్నాయని, ప్రత్యేక తరగతి హోదా ఇవ్వకుండా, విభజన హామీలు అమలు చేయకుండా ఆంధ్ర రాష్ట్రానికి అన్యాయం చేస్తా ఉన్న ప్రశ్నించే ధైర్యం లేకుండా మోదీ, అమిత్ షాలకు భయ పడిపోతున్నారని అన్నారు. ఎన్నికలకు ముందు మోదీ ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోయినా, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, విదేశాల్లో మూలుగుతున్న నల్లధనాన్ని తీసుకొచ్చి దేశ ప్రజానీకానికి రూ.15 లక్షల చొప్పున ఇస్తామని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేస్తామని అనేక హామీలు దేశ, రాష్ట్ర ప్రజానీకానికి జోపించి అవేమీ అమలు చేయకుండా మోసం చేస్తుందని అన్నారు. ఈ నెల 16న జరగబోయే దేశవ్యాపిత సమ్మెను గుంటూరు జిల్లాలో పెద్ద ఎత్తున నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు, చల్లా చిన ఆంజనేయులు, రావుల అంజిబాబు, సురేష్, బందెల రవికుమార్, పుప్పాల సత్యనారాయణ, కోట మాల్యాద్రి, సత్యనారాయణ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

తురుమెళ్ళలో వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య ఘర్షణ

- ఒకరికి తీవ్ర గాయాలు
- గ్రామంలో పోలీస్ పికెటింగ్

విశాలాంధ్ర-రొంపిచర్ల : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో గ్రామాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కుతుంది. ఈ నేపథ్యంలో మండలంలో తురుమెళ్ళ గ్రామంలో వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య మంగళవారం ఘర్షణ జరిగి ఒక్కరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసుల వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో తురుమెళ్ళ గ్రామంలో గత ఏడాది డిసెంబర్ 31న ఫ్లేక్సీ బ్యానర్ల విషయమై వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య వివాదం జరిగింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ గ్రామానికి వెళ్లి ఇరు పార్టీలకు చెందిన కొంత మందిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. టీడీపీ కార్యకర్త గొల్లపూడి శ్రీనివాసరావు కూలీ పనుల నిమిత్తం మంగళవారం నరసరావుపేటకు బైక్ మీద వెళుతున్నారు. మార్గమధ్యంలో మండలంలో విప్పర్లపల్లి గ్రామ సమీపంలోకి రాగానే వైసీపీకి చెంది న గొల్లపూడి రామారావు, గొల్లపూడి కొండయ్య, తురుమెళ్ళ చెంచారావు, తురు మెళ్ళ కోటేశ్వరరావులు ఆటోలో వచ్చి ముందు వెళ్ళుతున్న శ్రీనివాసరావు బైక్‌ను ఢీకొట్టారు. బైక్ మీద నుంచి క్రింద పడిన అతనిపై వారు మారణాయుధాలతో దాడి చేయడం వలన అతనికి తీవ్రగాయాలు అయ్యాయి. ప్రజలు రాకను గమనించి వారు ఆటోను అక్కడే వదిలి పరారయ్యారు. అనంతరం సమాచారం తెలుసుకున్న ఎస్సై కెపీ రవీంద్ర పోలీసు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. తీవ్ర గాయాలు పాలై అపస్మారక స్థితిలో ఉన్న శ్రీనివాసరావును చికిత్స నిమిత్తం నరసరావుపేట ఏరియా ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు. గ్రామంలో ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ మేరకు క్షతగాత్రుడు శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కెపీ రవీంద్ర తెలిపారు. ఈ సంఘటన రాజకీయ వర్గాలలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

నాపై ఎమ్మెల్యే అరోపణలు సమంజసం కాదు: మక్కెన

విశాలాంధ్ర-వినుకొండ: ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నక్సలైట్ల సమస్య ఉన్న నేపథ్యంలో ఇంటిలిజెన్సీ సూచనల మేరకు పట్టణంలోని ఎన్ఎస్పి కాలనీలో గల పోలీస్ క్వార్టర్స్ పక్కనే తాను సొంత ఖర్చుతో ఎన్ఎస్పి క్వార్టర్స్ ను బాగు చేయించుకుని కార్యాలయంగా వినియోగించుకున్నానని ఐతే దాన్ని తాను ఆక్రమించుకున్నట్లు ఎమ్మెల్యే బ్రహ్మానాయుడు మాట్లాడటం సమంజసం కాదని మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు అన్నారు. పట్టణంలోని కొత్తపేటలో గల ఆయన కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మక్కెన మాట్లాడుతూ, రాజీవ్ ఫౌండేషన్ పేరుతో ప్రభుత్వ కార్యక్రమాలకు ఆ భవనాలను ఉపయోగించుకున్నానని అందులో తాను నివాసం ఉండలేదని చెప్పారు. దాన్ని కూల్చకుండా ప్రభుత్వ కార్యాలయాలకు ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే బ్రహ్మానాయుడుకు చెప్పడం జరిగిందని అయితే రాత్రి కూల్చినట్లు చెప్పారు. అది నా శాశ్వత భవనం అని ఏనాడు చెప్పలేదు అన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే నివాసానికి వస్తున్న అనేకమంది వాహనాలు ఎక్కడ పార్కింగ్ చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. పార్కింగ్ చేసే స్థలం ఎమ్మెల్యే జాగీరా అన్నారు. నటనలో ఎన్టీఆర్‌కు సరితూగే వ్యక్తి బ్రహ్మనాయుడు అని విమర్శించారు. కొండ్రముట్ల చెరువు మోపూరి నర్సారెడ్డి వినియోగించుకుంటున్నారని ఆ విషయం తెలుసుకోకుండా తనపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. తన హయంలో ఏ మేరకు అభివృద్ధి జరిగిందో అందరికీ తెలుసని చెప్పారు. తాను జన్మించే నాటికి తన తండ్రి రామయ్య మూడు గ్రామాలకు సర్పంచ్‌గా ఉండి 30 ఎకరాల రైతుగా ఉన్నట్లు గుర్తు చేశారు. తన హయంలో జరిగిన అభివృద్ధి ప్రస్తుత ఎమ్మెల్యే పాలనలో జరిగిన అభివృద్ధిపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయన్నారు. ఆయన నాలుగు పార్టీలు మారి ఎమ్మెల్యే అయ్యారని, నేను మూడు పార్టీలు మారితే తప్పేంటని ప్రశ్నించారు. తాను ఏ పార్టీలో రాజశేఖర్ రెడ్డిని గౌరవిస్తానని వ్యక్తిగత విమర్శలు మానుకోవాలన్నారు.

ప్రజా కంఠక పాలన అంతమొందించాలి

విశాలాంధ్ర-క్రోసూరు : ప్రజా కంటక పాలనను అంతముందించే దాకా విశ్రమించేది లేదని పల్నాడు జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు బైరా పట్నం రామకృష్ణ అన్నారు. మంగళవారం క్రోసూరులో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో రాక్షస పాలన ఉందని, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరగటం లేదని అన్నారు. ప్రతి మనిషికి కూడా న్యాయం జరిగే విధంగా తమ పార్టీ పోరాడుతుందని అన్నారు. రాష్ట్రంలో పెన్షన్ రూ.3 వేలు నుంచి రూ.6 వేలకు పెంచాలని, దీనికి కొలమానంగా ప్రజా జీవిత ఖర్చులను తీసుకోవాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మునుగోడు శ్రీనివాసరావు అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు లేక అల్లాడుతున్నారని ప్రతి ఒక్క రైతుకు కూడా పెన్షన్ విధానాన్ని అమలులోకి తేవాలని, అదేవిధంగా విత్తనాలను, పంట నష్ట పరిహారాన్ని అందజేయాలని రైతు సంఘం నియోజకవర్గ నాయకులు కంచేటి పెద్దబ్బాయి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పి.నాగేశ్వరరావు, యువజన నాయకులు నాగరాజు, యాదగిరి, పాండు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం

విశాలాంధ్ర-అమరావతి: పేదల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఏకైక నాయకుడు సీఎం జగన్ మోహన్ రెడ్డి అని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. అమరావతి మండలం మల్లాది గ్రామంలో పేద రైతులకు లంక భూములకు సంబంధించిన పట్టాలను ఎమ్మెల్యే శంకరరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ పేదలు బాగుండాలని వారి పేరున పట్టాలు అందజేస్తున్నారన్నారు. దీని కోసం జీవోలో కూడా మార్పులు చేశారన్నారు. ఈ పట్టాల వల్ల పేదలకు వ్యవసాయం చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలు అందడంతో పాటు బ్యాంకు రుణాలు తీసుకోవడానికి కూడా వీలు కలుగుతుందన్నారు. గత ప్రభుత్వాలు పేదలకు మాయమాటలు చెప్పి కాలం వెళ్లబుచ్చాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఆస్పత్రులు బాగు చేశామన్నారు. నాడు నేడు ద్వారా స్కూళ్ల రూపురేఖలు మార్చామన్నారు. భవిష్యత్తులో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. మొత్తం 95 మంది రైతులకు 38 ఎకరాలకు సంబంధించిన పట్టాలు పంపిణీ చేశారు.

ఈత పోటీల విజేత శ్రీధర్‌ను అభినందించిన కన్నా

విశాలాంధ్ర-సత్తెనపల్లి: కృష్ణా కెనాల్ ఈత పోటీలలో విజేతగా నిలిచిన సంజనా హాస్పిటల్ అధినేత డాక్టర్ శ్రీధర్‌నీ మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ ఇంచార్జి కన్నా లక్ష్మీ నారాయణ అభినందించారు. సోమవారం హాస్పిటల్ నందు జరిగిన ఇష్టాగోష్ఠి లో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ నీ శాలువా పూలమాలతో కన్నా సన్మానించారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ ఎల్లినేడి రామ స్వామి, మహిళా నేత భీమినేని వందనా దేవి, వైద్యులు గవిని కృష్ణ మూర్తి, శివనారాయణ, జెట్టి శ్రీనివాసరావు, రామకృష్ణ, వంశీ గోపాల్, న్యాయవాదులు పూజలు వెంకట కోటయ్య, బత్తుల ఆదినారాయణ, పుట్టి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

భూమి యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర-సత్తెనపల్లి: ప్రజల స్థిరాస్థులకు చట్టబద్ధ రక్షణ లేని భూమి యాజమాన్య హక్కు చట్టాన్ని ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యులు సోమసాని బ్రహ్మానందరెడ్డి అన్నారు. మంగళవారం సత్తెనపల్లి బార్ అసోషియేషన్ సభ్యులు చేపట్టిన రిలే నిరాహారదీక్షా శిబిరాన్ని ప్రారంభించి ఆయన ప్రసంగించారు. ప్రజాకంతక చట్టాలను వక్తలందరూ ముక్తకంఠంతో రద్దుచేయాలని డిమాండ్ చేశారు. మొదటగా దీక్షలో పాల్గొన్న న్యాయవాదులు చిలకా చంద్రశేఖర్, కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు, బయ్యవరపు నరసింహారావు, బొక్కా సంగీతరావు, కూచిపూడి పూర్ణాలకు నల్ల కండువాలను కప్పి దీక్షలను ప్రారంభించారు. గుంటూరు సీనియర్ న్యాయవాదులు నీలం రామ్మోహన్ రావు, పాలడుగు వెంకటేశ్వరరావు, వి. వెంకటరెడ్డి, ప్రసాద్ లు ప్రసంగించి భూహక్కు చట్టం గురించి సామాన్య ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానిక న్యాయవాదులు పి.వి.నరసింహశాస్త్రి, బి.ఎల్.చిన్నయ్య, జి అజయ్ కుమార్, ఎస్.వెంకటేశ్వర్లు, ఎం.వి.సుబ్బారెడ్డి, బత్తుల ఆదినారాయణ, ఎస్.బాబూరావు, అనిల్ కుమార్, బంకా తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమానికి పెద్దపీట వేసింది టీడీపీనే

విశాలాంధ్ర-అచ్చంపేట : మన ఇంటికి మన కొమ్మాలపాటి కార్యక్రమంలో భాగంగా కోనూరులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తూ మేనిఫెస్టో వాల్‌పోస్టులు గోడలకు అంటించారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ అనే పథకాలు వివరిస్తూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల గురించి ప్రజలను చైతన్యవంతులు చేస్తున్నారు. కృష్ణా పరివాహ ప్రాంతము సరిహద్దుల్లో వనరులు ఉండి కూడా కార్మికులకి ఉపాధి కల్పించలేని అసమర్థ ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ బీసీలకు రక్షణచట్టం కల్పిస్తుందని వారన్నారు. బీసీ సబ్ ప్లాన్ నిధులను నిర్వీర్యం చేసిన జగన్ రెడ్డికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం, గ్రామ కమిటీ అధ్యక్షులు ఆవుల గురునాథం, తాళ్లూరు లక్ష్మీనారాయణ, జువ్వా రామారావు, బత్తుల శ్రీనివాసరావు, వాసిరెడ్డి రవి, బత్తుల వెంకట్రావు, చందు గోళ్ళముడి, అచ్యుత రామారావు, వెన్నెగండ్ల కోటయ్య, షేక్ కాసుల, వాసిరెడ్డి వెంకటేశ్వరావు, నడికుదురు నరసింహారావు, ఎంద్రపల్లి అశోక్, నందిగం నాగరాజు, చింతపల్లి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని అబ్బురాజు పాలెం గ్రామంలో మన ఇంటికి మన కొమ్మాలపాటి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా టీడీపీ కార్యదర్శి ఆర్తిమల్ల రమేష్ పాల్గొని టీడీపీ పొందుపర్చిన మినీ మేనిఫెస్టో గురించి వివరించారు. సూపర్ సిక్స్ ద్వారా రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని రమేష్ అన్నారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ముంతాజ్, వడ్లమూడి అప్పారావు, భాష్యం ఆంజనేయులు, బెల్లంకొండ రాంగోపాల్‌రావు, మోదుల చంద్రశేఖర్, మక్కెన సాగర్, మద్దినేని సత్యనారాయణ, గంగినేని లీలావతి, సరిపూడి కుమారి, కె.పద్మావతి, ఘట్టమనేని భాస్కరరావు, భాష్యం కోటేశ్వరరావు, కొండవీటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు, యాచకులకు అన్నదానం

విశాలాంధ్ర-గురజాల: పట్టణంలోని శ్రీ పాత పాట అమ్మవారి దేవాలయంలో ప్రతి మంగళవారం వచ్చు భక్తులకు, వృద్ధులకు, అనాధలకు, యాచకులకు స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఫౌండేషన్ యొక్క సేవా కార్యక్రమాలను అభినందిస్తూ తెనాలికి చెందిన ఎం.కృష్ణమూర్తి మంగళవారం అన్నదాన కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించినట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు గుండా కాశీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గురజాల పట్టణ వైసిపి అధ్యక్షులు కుక్కమూడి అన్నారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు బండి రవి, వార్డు కౌన్సిలర్ కుక్కమూడి అనిల్, షేక్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతా మాసోత్సవాలు

విశాలాంధ్ర-గురజాల: ప్రవేటు స్కూల్ బస్సుల డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు గురజాలలోని శ్రీనివాస పంక్షన్ హాల్లో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గురజాల డీఎస్పీ పల్లపురాజు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేషపురెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రహదారి భద్రత నియమాల గురించి, నేటి యువత ప్రమాదకరమైన డ్రైవింగ్ గురించి, తల్లి దండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన డిబేటింగ్ పోటీలలో విజేతలకు బహుమతులు అంజేశారు. ముఖ్యఅథితులను డ్రైవర్స్ యూనియన్ ప్రసిడెంట్ అదిరెడ్డి సత్కరించారు. సిఐ బాలకృష్ణ, ఎస్సైలు అశోక్ బాబు, అవంతకృష్ణ, స్కూల్స్ యాజమాన్యం, బస్సు డ్రైవర్స్ పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి భువనేశ్వరి పరామర్శ

విశాలాంధ్ర-తాడేపల్లి: బ్రహ్మానందపురంలో టీడీపీ కార్యకర్త దారా వెంకయ్య కుటుంబాన్ని చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి మంగళవారం పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో వెంకయ్య మృతి చెందారు. వెంకయ్య చిత్రపటానికి భువనేశ్వరి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వెంకయ్య కుటుంబ సభ్యులకు రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం అందచేశారు. ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, నన్నపనేని రాజకుమారి, పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు, ప్రధాన కార్యదర్శి ధారాదాసు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

మార్చి 9న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర-మాచర్ల: వచ్చే నెల 9న జాతీయ లోక్ అదాలత్ జరుగనున్నట్లు స్థానిక మున్సిఫ్ మెజి స్టేట్ కోర్టు అదనపు జూనియర్ డివిజన్ సివిల్ జడ్జి ఎన్ శారద తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ లోక్ అదాలత్ వేదికపై రాజీ పడదగిన సివిల్, క్రిమినల్ కేసులను సులువుగా పరిష్కరించుకోవచ్చన్నారు. రాజీకి ముందుకొచ్చిన కక్షి దారులు ముందుగానే మండల న్యాయ సేవా కమిటీ సభ్యులకు లేదా సమీప పోలీస్ స్టేషన్లలో తమ కేసు వివరాలను తెలియజేయాల్సి ఉందన్నారు. కక్షి దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

సేవాలాల్ జయంతి కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయపురి సౌత్: ఈ నెల 17న విపీసౌత్‌లోని సేవాలాల్ కీమాలల్ జంక్షన్ వద్ద శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించనున్నట్లు ఆలయ ధర్మ కర్త కె.పాండునాయక్ తెలిపారు. మంగళవారం జయంతి కర పత్రాలను మాచర్ల జడ్పీటీసీ మల్లు స్వామి ఆవిష్కరించారు. అనంతరం పాండు నాయక్ మాట్లాడుతూ సేవలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బ్రహ్మానాయక్, అపోలో హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ రవీందర్, ఆలయ పూజారి శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ నయూమ్ అహ్మద్ బాధ్యతలు

విశాలాంధ్ర-నూజెండ్ల: మండల తహసీల్దార్‌గా ఎండి నయూమ్ అహ్మద్ మంగళ వారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం తహసిల్దారుగా విధులు నిర్వహిస్తూ ఎన్నికల బదిలీలో భాగంగా నూజెండ్ల తహసీల్దార్‌గా నియమితులయ్యారు. ఆయనను వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, వీఆర్ఎలు సాదరంగా ఆహ్వానించారు.

మెరుగైన వైద్యం అందించేందుకే జగనన్న సురక్ష

విశాలాంధ్ర-శావల్యాపురం: పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారం భించిందని ఈపూరు మార్కెట్ యార్డు చైర్మన్ చుండూరు వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని కారుమంచి ఎంపీపీ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. యార్డ్ చైర్మన్ చుండూరి పాల్గొని బిపి, షుగర్ పరీక్షలు చేయించుకున్నారు. ప్రభుత్వం అందించే ఉచిత మందులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఉచితంగా వైద్యం అందించాలనే ముఖ్య ఉద్దేశంతో సీఎం జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమా నికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఎంపీడీఓ కొర్రపాటి కవితా చౌదరి మాట్లాడుతూ ఈవైద్య శిబిరంలో 304 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్థో నిపుణులు వంశీనాథ్ రెడ్డి, జనరల్ వైద్యులు డాక్టర్ అజిత, శ్రీనివాస్ రెడ్డి, కంటి వైద్యులు జానీహీరా, సూపర్వైజర్ ఉమాదేవి, పంచాయతీ కార్యదర్శి చింతా శ్రీనివాసరావు, ఎమ్మెల్హెచ్పి శ్రీదేవి, ఏఎన్ఎంలు మల్లేశ్వరి భాయ్, నాగలక్ష్మి, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

క్రాంతి పథం సిబ్బంది చేతివాటంపై విచారణ

విశాలాంధ్ర-శావల్యాపురం: వైఎస్సార్ క్రాంతి పథంలో విధులు నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది చేతి వాటం చేస్తున్నారనే అభియోగాలపై ఉన్నత అధికారులు విచారణ చేపట్టారు. మండల కేంద్రమైన శావల్యాపురం గ్రామంలో శ్రీరామ గ్రూపు సభ్యులను మంగళవారం లీగల్ కంప్లైనర్ గాలం కృష్ణ విచారించారు. ఈ సందర్భంగా గాలం కృష్ణ మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల సభ్యులు రుణాలు తీసుకునే సమయంలో వివోఏలు, సీసీలకు గాని ఏఒక్కరికి కూడా ఒక్క రూపాయి చెల్లించ వలసిన అవసరం లేదన్నారు. వివోఏలు ఎవరైనా సరే సభ్యుల దగ్గర లోను మంజూరు చేస్తున్నామని లంచంగా డబ్బులు ఎవరైనా అడిగితే ఏపీఎం దృష్టికి తీసుకురావాలన్నారు. స్త్రీనిధి రుణాలు, ఈవో రుణాలు, పొదుపు కట్టుకొనే వారు, రుణాలు తీసుకుని తిరిగి చెల్లించే క్రమంలో సభ్యులు బ్యాంకులో చెల్లించాలని సభ్యులకు అవగాహన కల్పించారు. సంఘ సభ్యులు ప్రతినెల సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని తద్వారా సభ్యులకు ఒక అవగాహన ఏర్పడుతుందన్నారు. సిపిఎం మండల కార్యదర్శి కె.వి.ఆర్ మోహన్ చంద్, ఏపీఎం గుమ్మడిల్లి వాసు బాబు, సీసీలు పూసల ఖాజా, గొట్టం రమాదేవి, సంఘ సభ్యులు తదితరులు ఉన్నారు.

డీఆర్వోను కలిసిన ఏపీ జీఈఏ నాయకులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఎ) గుంటూరు జిల్లా నాయకులు నూతనంగా విధుల్లో చేరిన గుంటూరు జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో)పెద్ది రోజాను మంగళవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని కోరారు. అలాగే వచ్చే 2024 సాధారణ ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఖజానా శాఖ ఉద్యోగులకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. స్పందించిన డీఆర్వో రోజా తప్పనిసరిగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ జీఈఎ గుంటూరు జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా, నగరశాఖ అధ్యక్షులు వై. నాగేశ్వరరావు, మహిళా విభాగం జిల్లా నాయకులు హేమలత, షబానా సుల్తానా, నీలిమా, లీలాబాయి, ఖజానా శాఖ ఉద్యోగులు శ్రీనివాసరెడ్డి, రోజా, శర్మ, ఓపియస్ సాధన సమితి డిప్యూటీ కో-ఆర్డినేటర్ నాగరాజు, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లపై పోలీసుల జులుం

విశాలాంధ్ర-తుళ్ళూరు: అసెంబ్లీ ముట్టడికి సర్పంచ్‌లు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల కళ్లుగప్పి రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి సర్పంచ్‌లు మంగళవారం ఛలో అసెంబ్లీకి తరలివచ్చారు. ఆర్థిక సంఘం నిధులను ప్రభుత్వం దారి మళ్లించిందని.. వాటిని తమ ఖాతాల్లో జమ చేయాలని సర్పంచ్‌లు డిమాండ్ చేశారు. వారిని అదుపులోకి తీసుకుని పోలీసులు పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు.

అసెంబ్లీ వద్ద టీడీపీ ఎమ్మెల్యేల నిరసన

విశాలాంధ్ర-తుళ్ళూరు: అసెంబ్లీ వద్ద మంగళవారం టీడీపీ ఎమ్మెల్యేలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. బడ్జెట్‌సమావేశాల నేపథ్యంలో 2వ రోజు టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాదయాత్రగా అసెంబ్లీకి వెళ్లారు. 'ధరలు, పన్నులు, ఛార్జిలతో సామాన్యుడు విల విల' అంటూ నిరసన చేస్తూ అసెంబ్లీకి వెళ్లారు.